నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 27 జనవరి 2025 | పేజీలు 8

## 'రిపబ్లిక్ డే' స్పెషల్ చికెన్‌తో అల్పాహారం

### జలదంకి తహసిల్దార్ కార్యాలయ అధికారుల తీరిది

మండల కేంద్రమైన జలదంకి తహసిల్దార్ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకల అనంతరం అధికారులు, సిబ్బంది చికెన్ తో విందు భోజనంలా వడలు, దోశలతో అల్పాహారం చేయడం పలు విమర్శలకు తావిస్తోంది.






# జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి

### 10 సూత్రాల అమలుకు అకుంఠిత దీక్షతో పని చేస్తాం : జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

వికసిత భారత్ లక్ష్యసాధనలో భాగంగా స్వర్ణాంధ్ర రాష్ట్ర విజన్ ప్రణాళికలోని పది సూత్రాల అమలుకు అకుంఠిత దీక్షతో పని చేస్తామని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో అత్యంత వైభవంగా జరిగిన వేడుకల్లో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ వెంటరాగా జిల్లా కలెక్టర్ ఆనంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల రంగుల బెలూన్లను, శాంతి కపోతాలను గాలిలోకి ఎగురవేశారు. ఈ వేడుకలకు జెడ్పీ చైర్‌పర్సన్ అనం అరుణమ్మ, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి పూజ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర విజన్ ప్రణాళికలోని పది సూత్రాలైన పేదరిక నిర్మూలన, ఉపాధి, నిపుణులైన మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్,

-మిగతా 2లో

### విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు పంపిణీ

గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి, వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు.







### ఎస్పీ క్యాంపు కార్యాలయంలో..
## గణతంత్ర దినోత్సవ వేడుకలు

### సిబ్బందికి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ కృష్ణకాంత్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :**

76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ కృష్ణకాంత్ కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ పతాకావిష్కరణ చేసి, ఉత్సాహాన్ని నింపి, స్పెషల్స్ బ్రాంచ్, క్యాంప్ ఆఫీస్ సిబ్బందికి స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి, అధికారులకు, సిబ్బందికి

-మిగతా 2లో

### కలెక్టరేట్‌లో..జాతీయ పతాకాన్ని
## ఆవిష్కరించిన జేసీ కార్తీక్




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

నగరంలోని కలెక్టరేట్లో భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్ కార్తీక్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జాయింట్ కలెక్టర్, 100 అడుగుల స్థూపం వద్ద

-మిగతా 2లో

### ఏకధాటిగా 13 రోజులు.. 6 గ్రామాలు

**2 విడత 30 నుంచి గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**



లోపల పేజీలో



## ఎస్పీ కార్యాలయంలో.. గణతంత్ర దినోత్సవ వేడుకలు



(మొదటి పేజీ తరువాయి)

శుభాకాంక్షలు తెలిపి, నేతి మిఠాయిలు పంచి, గణతంత్ర దినోత్సవం గొప్పతనం గురించి తెలుపుతూ.. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలనే తృణప్రాయంగా త్యాగాలు చేసి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను స్మరిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రజలకు, పోలీస్ యంత్రాంగానికి శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించింది.. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది.. ఏటా జనవరి 26న రిపబ్లిక్ డేని నిర్వహిస్తున్నా మన్నారు. ఇదేక్రమంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ ప్రశంస పత్రాలతో ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


## కలెక్టరేట్‌లో..జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జేసీ కార్తీక్

(మొదటి పేజీ తరువాయి)

మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. చిన్నారులందరికీ జాయింట్ కలెక్టర్ మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ ఉదయభాస్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు, జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప, పలువురు అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'రిపబ్లిక్ డే' స్పెషల్ చికెన్‌తో అల్పాహారం

### జలదంకి తహసిల్దార్ కార్యాలయ అధికారుల తీరిది




**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకి తహసిల్దార్ కార్యాలయంలో రిపబ్లిక్ డే వేడుకల అనంతరం అధికారులు, సిబ్బంది చికెన్ తో విందు భోజనం లా వడలు, దోశలతో అల్పాహారం చేయడం విమర్శలకు తావిస్తోంది. ఆదివారం జలదంకి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రమీల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి పక్కనే ఉన్న విద్యార్థులను వేడుకలకు తీసుకొచ్చారు. వారిచే ప్రార్థన గీతాలు ఆలపించి జెండా ఎగరవేశారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది చికెన్‌తో అల్పాహారం చేశారు. వారే కాకుండా చిన్నారులకు కూడా చికెన్ అల్పాహారం అందించారు. రిపబ్లిక్ డే వేడుకల రోజు మాంసాహారం వాడుకూడదనే కనీస అవగాహన మండల అధికారులకు లేకపోవడం విస్మయం కలిగిస్తుంది.

# జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి : కలెక్టర్



(మొదటి పేజీ తరువాయి)

ఇంధన ఆదా, ఉత్పత్తి పరిపూర్ణత, స్వచ్ఛ ఆంధ్ర, డీప్ టెక్నాలజీల లక్ష్య సాధనకు కృషి చేస్తామన్నారు. జిల్లాలోని వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరిస్తూ.. పీఎం కిసాన్ పథకం క్రింద అర్హులైన 1,67,240 మంది రైతు కుటుంబాలకు రూ.6 వేల చొప్పున రూ.66.75 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా 561 రైతు సేవ కేంద్రాల ద్వారా 19,210 నాణ్యమైన వరి, వేరుశనగ, పెసర, మినుము విత్తనాలను సుమారు 6 కోట్ల 78 లక్షల రూపాయల సబ్సిడీతో 24,800 మంది రైతులకు అందించామన్నారు. నీటి వినియోగదారుల సంఘ ఎన్నికలు నిర్వహణ ద్వారా 4,048 మంది టీసీలు, డీసీలు, పీసీలుగా ఎన్నికయ్యారన్నారు. అలాగే 424 వ్యవసాయ ఫీడర్ల ద్వారా రెండు లక్షల నాలుగు వేల మంది వ్యవసాయ వినియోగదారులకు పగటిపూట తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తు సరఫరాకు సబ్సిడీ కింద 397.62 కోట్ల రూపాయలను చెల్లించామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,72,000 మంది విద్యార్థులకు 45 కోట్ల 40 లక్షల రూపాయలతో 8 రకాల వస్తువులను స్టూడెంట్ కిట్స్ రూపంలో సరఫరా చేశామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కింద 1,52,000 మంది విద్యార్థులకు 34 కోట్ల 54 లక్షల రూపాయల వ్యయంతో పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని, అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనాన్ని ఈ నెల నాలుగో తేదీ నుండి అమలు చేశామన్నారు. భూముల రీ సర్వేను తిరిగి ప్రారంభిస్తున్నామని పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి మొత్తం 35 గ్రామాలలోని 85,479 ఎకరాల 9 సెంట్లు రీ సర్వే చేస్తున్నామన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మొదటి వంద రోజుల్లో5150 గృహాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నెలకు 4000 రూపాయల చొప్పున ప్రతినెల 3,09,273 మందికి 132.15 కోట్ల రూపాయలను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా 15 వ ఫైనాన్స్ నిధులు 78.59 కోట్ల రూపాయలను గ్రామపంచాయతీలకు జమ చేసామన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 945 పాట్ హోల్స్ ను గుర్తించి 2.12 కోట్లతో పునరుద్ధరించామని, 6.20 కోట్లతో డివైడర్ల నిర్మాణం, సుందరీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే 19 కోట్ల రూపాయలు వ్యయంతో మిషన్ పాట్ హోల్ ఫ్రీ వర్క్స్ కింద 770 కిలోమీటర్ల రోడ్లను పాట్ హోల్ ఫ్రీ చేస్తున్నామని ఇప్పటివరకు 280 కిలోమీటర్లు పూర్తయిందన్నారు. అలాగే జల జీవన్ మిషన్ కింద 200 పనులను 57.82 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్నామన్నారు.

### స్టాళ్లను సందర్శించిన కలెక్టర్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వశాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, జేసీ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, జిల్లాస్థాయి అధికారులు పరిశీలించారు. జిల్లా పంచాయతీశాఖ, ఐసీడీఎస్, వ్యవసాయం, ఉద్యానవనశాఖ, మెప్మా, వైద్యారోగ్య శాఖ, ఐటిడిఎ, మత్స్యశాఖ, విద్యుత్, పౌర సరఫరాలు, సహకార, రోడ్డు భవనాల శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించేలా ఏర్పాటు చేసిన స్టాళ్లు అందరిని ఆకట్టుకున్నాయి. ఆయాశాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

### విజ్ఞానదాయకంగా ప్రభుత్వ శాఖల శకటాలు




రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ సాగిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మొదటగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, ఎన్ఆర్ఇజిఎ పథకాలను వివరిస్తూ.. జిల్లా గ్రామీణ అభివృద్ధి శకటం, జిల్లా నీటి యజమాన్య సంస్థ శకటం, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేసిన పేద ప్రజల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్‌ను వివరిస్తూ నెల్లూరు నగరపాలక సంస్థ శకటం, పేదల గూడు కోసం లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న ఎన్టీఆర్ కాలనీలను తెలిపే గృహ నిర్మాణ శాఖ శకటం, ఇంకా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, జల వనరుల శాఖ, వ్యవసాయ శాఖ పశుసంవర్ధక శాఖ, అగ్నిమాపక శాఖ ఐసిడిఎస్ శకటాలు అలరించాయి. ఇందులో ఐసిడిఎస్, డిఆర్‌డిఏ పశుసంవర్ధక శాఖల శకటాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. మొదటిగా పాడుదమా స్వేచ్ఛా గీతం, ఎగరేయుదమా జాతీయ పతాకం అంటూ కోవూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు దేశభక్తిని పెంపొందించేలా, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ చేసిన నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. తర్వాత జనగణమన జనయిత్రి మా భరతభూమి అంటూ జాతీయ నాయకుల వేషధారణలో శేష ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు చేసిన నృత్యం ఆహుతులకు ఉత్తేజం కలిగించింది. విద్యార్థులతోపాటు వారికి శిక్షణనిచ్చిన ఉపాధ్యాయిని కూడా వారితో కలిసి సమానంగా నృత్యం చేయడంతో అందరి ఆనందానికి కారణమైంది. తదుపరి వందేమాతరం గీతాలాపన తో నెమ్మదిగా ప్రారంభించిన ముత్తుకూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులు చివరలో హం ఇండియా వాలే అంటూ హుషారెత్తించారు. ఆ తదుపరి శాంతినికేతన్ గీతం సబర్మతి సంకేతం అంటూ ఓవెల్ స్కూల్ విద్యార్థులు, త్రివర్ణ పతాక రంగులతో కావలి ఏపీ రెసిడెన్షియల్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థినిలు జాతీయ పతాకాన్ని అద్భుతంగా ప్రదర్శించగా, చివరగా వచ్చిన గొలగముడి బీసీ వెల్ఫేర్ విద్యార్థులు జయహో అంటూ వివిధ కళాకృతుల ఆకారాలతో అలరించారు.

# బీజేపీ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ సమావేశం

**జలదంకి, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జలదంకి మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జలదంకి పంచాయితీ పరిధిలోని నెహ్రూ నగర్‌లో మండల బిజెపి అధ్యక్షుడు ముడి కిషోర్ రెడ్డి అధ్యక్షతన సంవిధాన్ గౌరవ్ అభియాన్' సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంవిధాన్ గౌరవ అభియాన్ ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్‌గా కుట్టు బోయిన బ్రహ్మానందం పాల్గొన్నారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ.. రాజ్యాంగం నిర్దేశించిన విలువలపై అవగాహన కల్పించడం, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్‌కు నివాళులర్పించడం, ప్రజల్లో రాజ్యాంగంపై గౌరవ భావాన్ని పెంపొందించడం ఈ సదస్సు లక్ష్యం అని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో సంవిధాన్ గౌరవ అభియాన్ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్‌పార్టీ తమ సౌలభ్యం కోసం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంట్లో చేసిన వ్యాఖ్యలపై కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధిలో రాజ్యాంగం ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. దేశంలో ఏ అభివృద్ధి జరిగినా రాజ్యాంగం వల్లనే జరుగుతోందని, ఈ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశప్రజల కోసం ఎన్నో సౌకర్యాలు కల్పించారని అన్నారు. పార్లమెంటు భవనంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీని ప్రశంసించారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ చేయలేదని వక్తలు పేర్కొన్నారు. దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, నరేంద్ర మోడీ మొదట పార్లమెంటు భవనంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇంతకు ముందు ఇలా చేయలేదు అని అన్నారు. రాజ్యాంగ విలువలకు భారతీయ జనతా పార్టీ నిబద్ధతను ఎత్తిచూపుతూ లోక్సభ, అసెంబ్లీలో మహిళలకు 33శాతం



రిజర్వేషన్లు, ఆర్థికంగా బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఏర్పాటు త్రిపుల్ తలాఖ్ రద్దు వంటి కీలక సంస్కరణలను భారతీయ జనతా పార్టీ అమలు చేసిందని ప్రస్తావించారు. యూనిఫాం సివిల్ కోడ్ అమలు చేయడం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యొక్క చిరకాల స్వప్నం అని తెలిపారు. రాజ్యాంగాన్ని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమాన పరిచిందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ప్రదేశాలను పంచ తీర్థాలుగా గుర్తించి అభివృద్ధి చేసింది బిజెపి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మారేళ్ళ బ్రహ్మారెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా పరుసు మధు, యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డే శ్రీనాథ్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వంటేరు రాకేష్, సీనియర్ నాయకుడు వంగవరపు మధుసూదన్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షులు మాతిన వెంకటరావు, నెహ్రూ నగర్ బూత్ అధ్యక్షుడు రామారావు, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు బాలకోటయ్య యాదవ్, గంగ పట్ల మహేంద్ర, భీమవరపు మహేష్, శనివరపు ప్రవీణ్ కుమార్, ఘనాది మహేష్, సాదా పౌలు, రుక్మిణమ్మ, నాగమణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ పేట మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామకృష్ణ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఏ.సైదులు, ఎంఆర్‌సి భవనంలో ఎంఈఓ-2 డి.సాయిప్రసాద్, జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే బీసీ బాలుర హాస్టల్లో వార్డెన్ షేక్ గౌస్ బాషా, పిహెచ్‌సిలో వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ జ్యోతి రాణి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం సతీష్, దర్గా వద్ద ఈవో షేక్.మొహమ్మద్ హుస్సేన్, పశువైద్యశాలలో డాక్టర్ షేక్ తహ అన్సారి, సచివాలయంలో సర్పంచ్ తాజున్నిసా జిలాని జాతీయ పతాకావిష్కరణ గావించారు. జాతీయ పతాకానికి వందన సమర్పణ చేశారు. అలాగే మండలంలోని సచివాలయాల్లో పాఠశాలల్లో, ఠాగూర్ పాఠశాలలో కరస్పాండెంట్ సిహెచ్ రమణారెడ్డి కె.దొరస్వామి రెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమాల్లో పలు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొని జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల గురించి ప్రాముఖ్యత గురించి వివరించారు.

# ఆత్మకూరులో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో ఆదివారం గణతంత్రదినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. ఆత్మకూరు తహశిల్దారు కార్యాలయంలో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని జాతీయజెండాను ఎగురవేయగా తహశిల్దారు వి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు. పావని సందేశమిచ్చారు. పోలీస్‌సబ్ డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ వేణుగోపాల్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ గంగాధర్‌లు జెండాను వెగురవేయగా ఎస్ఐలు షేక్ జిలాని, ఎస్.సాయిప్రసాద్, కాసా శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ జెండా ఎగురవేయగా అతిథిగా



మండలాధ్యక్షుడు రకేతా వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని గాంధీవిగ్రహానికి పూలమాల వేసి గణతంత్ర దినోత్సవ సందేశమిచ్చారు. స్థానిక ఎల్ఆర్ పల్లిలోని కోర్టులో జూనియర్ సివిల్‌జడ్జి జగదీష్ జెండా ఎగురవేయగా బస్టాండువద్ద కోర్టులో సీనియర్‌సివిల్‌జడ్జి బి.గాయత్రి జెండా ఎగురవేసి సందేశమిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ సి.గంగాప్రసాద్ జెండా ఎగురవేయగా చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, తెలుగుదేశం నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు,



కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఇరిగేషన్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రావూరు వెంకటేశ్వర్లు జెండా ఎగురవేసి సందేశమివ్వగా డియి, ఏఇలు, సిబ్బంది పాల్గొన్నారు. ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో పి.సునీలత జెండా ఎగురవేయగా సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడిఏ దేవసేనమ్మ, ఎంఏవో కె.కిషోర్‌బాబులు జెండా ఎగురవేశారు. అన్ని సచివాలయాల్లో, పంచాయతీ కార్యాలయాల్లో, పాఠశాలల్లో ఆయా అధికారులు, కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు జెండాలను ఎగురవేయగా సర్పంచ్‌లు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్అండ్‌బి కార్యాలయంలో డియి రంగయ్య జెండా ఎగురవేశారు. ఉపాధిహామీకార్యాలయంలో ఏపివో ఎం.శిరీషా జెండా ఎగురవేశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టారు. గణతంత్రదినోత్సవ ప్రాదాన్యత గురించి అధికారులు వివరించారు.

## జిల్లా కోర్టులో రిపబ్లిక్ దినోత్సవం వేడుకలు



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** 76వ భారత రిపబ్లిక్ దినోత్సవం వేడుకలు జిల్లా కోర్టులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా జడ్జి సి.యామిని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ కోర్టుల న్యాయ మూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

**నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..** జిల్లా కోర్టు ఆవరణలోని నెల్లూరు బార్ అసోసియేషన్‌లో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వేనాటి చంద్రశేఖర్ రెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ సుందరయ్య యాదవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నగరంలోని న్యాయమూర్తులు, న్యాయవాదులు, లా ఆఫీసర్స్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ దేవస్థాన ఉద్యోగికి పురస్కారం



**నెల్లూరు కల్చరల్, మెజర్‌న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరు పరేడ్ గ్రౌండ్ నందు జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా దేవదాయ ధర్మదాయ శాఖలో విధి నిర్వహణలో వారి విధులను అంకితభావంతో నిర్వహించి నందుకు గాను జొన్నవాడ దేవస్థానం నందు విధులు నిర్వహిస్తున్న సీనియర్ సహాయకులు కే.మురళీకృష్ణకు జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఓ.ఆనంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణ అధికారి, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు కే.మురళీకృష్ణ, సీనియర్ సహాయకులు వారికి అభినందనలు తెలియజేశారు.

## పాడి పశువులకు ఉచిత మందులు పంపిణీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్‌పేట మండలం చందులూరు పాడు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని చిరుమన పశువైద్యాధికారి షేక్.అబ్దుల్ రహీం, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 42 పాడి పశువులకు చికిత్స అందించామన్నారు. అలాగే స్థానిక టిడిపి నాయకుడు మధుసూదన్ నాయుడు, పాల్గొని రైతులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పశుసంవర్ధక సహాయకులు అస్గర్, చంద్రబాబు, ఖాజానవాజ్, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## చల్ల అశోక్ యాదవ్‌ను పరామర్శించిన మాలేపాటి

**కావలి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలం తెలుగు యువత అధ్యక్షులు చల్ల అశోక్ యాదవ్ తీవ్ర అస్వస్థత గురై వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు వైద్యశాలకు వెళ్లి అశోక్ యాదవ్‌ను పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు నేనున్నానని భరోసాను కల్పించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో

## అవార్డులు అందుకున్న కార్పొరేషన్ సిబ్బంది



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగర పాలక సంస్థలో వివిధ విభాగల్లో సేవలందించిన అధికారులు, సిబ్బందికి స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీద అవార్డులను అందుకున్న సిబ్బందికి నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అభినందనలు తెలియచేసారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం





**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఎంతో కోలాహలంగా 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సైదాపురం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆయా శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఈ.రమా దేవి జాతీయ జెండా ఎగురవేయగా, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎన్.క్రాంతి కుమార్ జెండా ఆవిష్కరణ చేసి వందనం చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో పురుషోత్తం శివకుమార్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ నిత్య ప్రశాంతి జాతీయ జెండాను ఎగురవేశారు. కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఉన్నత పాఠశాలలో ప్రదానోపాధ్యాయులు కె.హరి ప్రసాద్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణాలన్నీ రంగు కాగితాల తోరణాలతో అలంకరించారు. విద్యార్థులకు మిఠాయిలు, కేకులు, చాక్లెట్లు పంచి పెట్టారు. అనంతరం తహశీల్దార్ ఈ రమాదేవి మాట్లాడుతూ.. బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించగా, అది జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చిందన్నారు. నాటి నుంచి ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అలాగే స్వాతంత్ర సాధనలో అశువులు బాసిన ఎందరో అమర వీరులను, వారి త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక మండలంలోని అదికారులు సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజ్యాంగానికి గౌరవం చూపుతూ ముందుకు సాగాలి

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యరబోలు రాజేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్, బిజెపి జిల్లా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యరబోలు రాజేష్ మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశానికి మానవ హక్కుల పునాదిగా నిలిచిన రోజు అని,మన రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడటంలో ప్రతి పౌరుడి బాధ్యత ఉంటుందనీ' అని రాజేష్ అన్నారు. మన రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలు కూడా నేర్పింది. వాటిని కచ్చితంగా పాటించాలి, అని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర సెల్స్ ఇన్‌చార్జ్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా నిలబెట్టడంలో ప్రతి ఒక్కరూ పాత్ర పోషించాలనీ, దేశ సమగ్రతకు మద్దతుగా నిలవాలి,' అని పిలుపునిచ్చారు. "బిజెపి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంది. రైతులు, యువత, గ్రామీణాభివృద్ధిపై మోదీ నేతృత్వంలో అనేక చర్యలు తీసుకుంటున్నాం' అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ్ కుమార్, కరణం సుభాషిని, కుప్ప ప్రసన్న, అశోక్ నాయుడు, ప్రవీణారెడ్డి, బాలయ్య గౌడ్, ముని సురేష్, విజయలక్ష్మి, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, రాములు, మింగ, కిరణ్, హర్ష, సుబ్బారావు, శివ, చైతు, మస్తాన్ గౌడ్, జివిటి ప్రభాకర్, పునమల్లి రామకృష్ణ, సత్యనారాయణ గురవయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చేజర్ల పోలీస్ స్టేషన్‌లో ఆదివారం నాడు ఎస్ఐ తిరుమలరావు ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు ఈ సందర్భంగా ఎస్ఐ తిరుమలరావు జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జనవరి 26వ తేదీ మనకు ప్రత్యేకమైన రోజు. భారతదేశం గర్వించదగ్గ రోజు. 1950వ సంవత్సరం జనవరి 26న భారత రాజ్యాంగం అధికారికంగా అమల్లోకి వచ్చిన రోజు. దీన్ని పురస్కరించుకునే గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇది మనకు 76వ గణతంత్ర దినోత్సవం.అనేక మార్పులు చేర్పులు తర్వాత అప్పటి మన నాయకులు జనవరి 26వ తేదీన రాజ్యాంగంలోని హక్కులను సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 15, 1947వ సంవత్సరంలో మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, రాజ్యాంగం హక్కులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవటానికి రెండేళ్లకు పైగానే సమయం పట్టింది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ మార్పులు జరిగి, 1950, జనవరి 26వ తేదీ అధికారికంగా అమల్లోకి తెచ్చారు. ఫలితంగా భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది. గణతంత్ర రాజ్యం అంటే.. ప్రజలే ప్రభుత్వం, ప్రభుత్వమే ప్రజలు అని అర్థం. ఈరోజు భారతీయులందరికీ ఎంతో ప్రత్యేకం.భారతదేశం అంతా దీన్ని ఎంతో ఘనంగా సెలబ్రేట్ చేసుకుంటాం. మాతృభూమి కోసం.. తమ ధన, మాన ప్రాణాలను.. త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు.. వందనం.. అభివందనం.. పాదాభివందనం మన దేశాన్ని అత్యుత్తమంగా మారుద్దాం. శాంతికి, దయకు మారుపేరుగా నిలుపుదాం భారతీయతను బాధ్యతగా ఇచ్చింది నిన్నటితరం.. భారతీయతను బలంగా మార్చుకుంది నేటి తరం.. భారతీయతని సందేశంగా పంపుదాం మనం.. తరం తరం. మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అశువులు బాసిన సమర యోధుల దీక్షా దక్షతలను స్మరిస్తూ.. నేటి మన స్వాతంత్ర్య సంభరం.. ఎందరో త్యాగవీరుల త్యాగఫలం అన్ని దేశాల్లో కెల్లా.. భారతదేశం మిన్న అని చాటి చెప్పే దిశగా అడుగులు వేద్దామని ప్రతి పౌరుడు దేశాన్ని, మన చట్టాన్ని, సాంప్రదాయాన్ని గౌరవించాలని ప్రజలందరితో స్నేహపూర్వకంగా జీవితం గడపాలని దేశద్రోహులకు, అరాచక శక్తులకు తప్పుడు విధానాలు అవలంబించే వారి పట్ల సింహ స్వప్నంలా ఉంటానని ప్రజలందరూ ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండాలని దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ జగన్నాథం, ప్రేమ్ సాగర్, శ్రీను, ఇతర పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపూర్ణ స్వాతంత్ర్యానికి..

# మరోపేరే గణతంత్ర దినోత్సవం : తహశిల్దార్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** తహసీల్దారు కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. తొలుత తహసీల్దారు శివ కృష్ణయ్య జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవానికి, గణతంత్ర దినోత్సవానికి గల తేడాను విద్యార్థులకు వివరించారు. 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం సాధించగా, 1950 జనవరి 26న రాజ్యాంగ పరిషత్ విధానాన్ని అమల్లోకి తెచ్చి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించామన్నారు. ఈ సందర్భంగా జనవరి 26ను దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఆర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవంను ఈసీఈ డిపార్ట్మెంట్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే.రాజారెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి అతిథులుగా పాల్గొని త్రివర్ణ పతాకంను ఎగురవేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ముఖ్య ఉద్దేశం జరుపుకోవలసిన ఆవశ్యకతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఏవో ఆర్వి రమణారెడ్డి ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ.కిరణ్ కుమార్ అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహస్వామి దేవస్థానంలో..

# ముువ్వన్నెల జెండా ఆవిష్కరణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, అర్చక బృందం, దేవస్థాన సిబ్బంది, భక్తులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతంను ఆలపించి భక్తులకు చిన్నారులకు స్వీట్లు, చాక్లెట్లు పంచారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి మాట్లాడుతూ.. ఎంతో మంది సమరయోధుల పుణ్య ఫలం మన ఈ గణతంత్ర దినోత్సవం అని మనం ఏ పని చేసినా మన దేశానికీ, రాష్ట్రానికి, గ్రామానికి లేదా మన తోటివారికి ఉపయోగపడేలా ఉండాలని కోరగా అర్చక బృందం భక్తులకు ప్రజలకు వేద ఆశీర్వచనం చేసారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు, అర్చకులు కృష్ణమా చార్యులు, రాఘవా చార్యులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం

- మున్సిపల్ సిబ్బందికి ప్రతిభా పురస్కారాలు
- పట్టణ ప్రజానీకానికి రిపబ్లిక్ దినోత్సవ శుభాకాంక్షలు
- చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించిన శుభ దినమే గణతంత్ర దినోత్సవం అని బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి అన్నారు. బుచ్చి ప్రజానీకానికి అధికారులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆమె 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలనే తృణప్రాయంగా భావించి, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన మహా నాయకుల త్యాగాలు నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా బుచ్చి నగర పంచాయతీలో శానిటేషన్, వాటర్ వర్క్, విద్యుత్, మెప్మా తదితర విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన సిబ్బందికి ఆమె ప్రతిభా పురస్కారాలు అందచేశారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ సుప్రజ మురళి మాట్లాడుతూ.. దేశంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగానికి బద్ధులై ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆయా శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శివ కృష్ణయ్య, జాతీయ జెండా ఎగురవేయగా, పోలీస్ స్టేషన్‌లో సిఐ శివరామకృష్ణ రెడ్డి, ఎస్ఐ హనీఫ్ జెండా వందనం చేశారు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిడీఓ నరసింహారావు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణాలన్నీ రంగు కాగితాల తోరణాలతో అలంకరించారు. విద్యార్థులకు మిఠాయిలు, కేకులు, చాక్లెట్లు పంచి పెట్టారు. అనంతరం పలువురు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి వ్యాఖ్యానించారు. బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్య్ర పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించగా, అది జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చిందన్నారు. నాటి నుంచి ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అలాగే స్వాతంత్ర సాధనలో అసువులు బాసిన ఎందరో అమర వీరులను, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి దేవస్థానం నందు జెండా ఆవిష్కరణ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ రాజ రాజేశ్వరి దేవస్థానం, దర్గామిట్ట, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నందు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణం నందు సహాయ కమిషనర్, దేవస్థాన కార్య నిర్వహణ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి త్రివర్ణ పతాకం ఎగురవేశారు. అనంతరం కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ.. గత రెండు వందల సంవత్సరాల విదేశీ పాలనలో స్వతంత్రం లేకుండా ఇబ్బంది పెట్టిన విదేశీయులను, స్వాతంత్ర సమరయోధులు మహాత్మాగాంధీ, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, భగత్‌సింగ్ ఇంకా ఎందరో మహానుభావులు స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలు అర్పించడం జరిగినది అని తెలిపారు. అనంతరం ఆగస్టు 15 1947న పూర్తి స్వాతంత్రం లభించిందని తెలిపారు. వారు మాట్లాడుతూ.. బిఆర్ అంబేద్కర్ కృషితో మన దేశానికి కావాల్సిన రాజ్యాంగాన్ని మనం సొంతంగా రచించుకొని 1950వ సంవత్సరం జనవరి 26వ తేదీ అమల్లోకి తీసుకుని వచ్చిన సందర్భంగా అందరూ సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్క పౌరుడు కష్టపడి పని చేసి దేశాన్ని ముందుకు తీసుకుని పోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిలీజియస్, సెక్యులర్ సిబ్బంది, భక్తులు ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అందరూ మిఠాయిలు పంచుకొని, పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో రిపబ్లిక్ డే వేడుకలు



## ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా 50 అడుగుల జాతీయ పతాకం

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక రామమందిరం వీధి లోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి విద్యార్థులతో కలిసి రిపబ్లిక్ డే వేడుకలు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి దేశ భక్తిని అలవరుచు కోవాలని, చిన్నతనం నుండే విద్యార్థులు దేశ భక్తి తో పాటు క్రమశిక్షణ – క్రమం తప్పని శిక్షణ అవసరమని మన భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం ప్రతి సంవత్సరం జనవరి 26న దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటారని ఆమె తెలిపారు. జనవరి 26 రిపబ్లిక్ డే వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకునేలా కరస్పాండెంట్ కామాక్షి, అధ్యాపక బృందం విద్యార్థులలో దేశభక్తి భావాలను ఇరుమడింపజేస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ఉపాధ్యాయల పర్యావేక్షణలో 50 అడుగుల జాతీయ పతాకాని విద్యార్థులు చేత బట్టి సంగం రోడ్డు కూడలి నుండి గేటుసెంటర్ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు.

# స్వాతంత్ర పోరాటాలు చారిత్రాత్మకం

- కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** స్వతంత్ర పోరాటాలు చారిత్రాత్మకమని ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ అన్నారు. ఆదివారం పోర్టులో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు చాలా విజయాలను సాధించినట్లు ఆయన తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు దేశభక్తి గేయాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆదాని వరల్డ్ స్కూలు పోర్టు పరిపాలన భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఓఓ రాజన్‌బాబు, వెంకటేష్ భాస్కర్, జి వేణుగోపాల్, గణేష్ శర్మ, మృత్యుంజయ రామ్, వివిధ విభాగాలు హెచ్వోడీలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కులు పొందవచ్చు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడు ఎన్నో హక్కులు పొందే అవకాశం ఉందని సర్వేపల్లి నియోజకవర్గ తెలుగు యువత కమిటీ కార్య నిర్వహకకార్యదర్శి దండు శ్రీనివాసులు అన్నారు. ఆదివారం పిడతా పోలూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతోపాటు అధికార పార్టీ నాయకులు కరిముల్లా, పెంచలయ్య, శివకృష్ణ, బాబురావు, శ్రీనివాసులు, మురళి, ఉదయ్, గ్రామస్తులు అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు యువత కమిటీ కార్య నిర్వాహక మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ల్యాప్ టాప్ విరాళం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమై బాసిల్లుతోన్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షి తాయి దేవస్థానానికి విచ్చేసిన బుచ్చిరెడ్డిపాలెం మండలం శ్రీరంగరాజపురం వాస్తవ్యులు పుత్తేటి మహేష్ రెడ్డి, హరిత దంపతులు దేవస్థానంకు సుమారు రూ.50వేలు రూపాయిలు విలువైన ల్యాప్‌టాప్‌ను విరాళంగా ఆలయ కార్యనిర్వహణాధికారికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి అరవ భూమి వెంకట శ్రీనివాసులు పాల్గొన్నారు.

# దేవస్థానంలో త్రివర్ణ పతాక ఆవిష్కరణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నందు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం ఆలయ ప్రాంగణం నందు దేవస్థాన కార్య నిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అందరూ మిఠాయిలు పంచుకొని, పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# రాజ్యాంగస్ఫూర్తిని కొనసాగించాలి : ఎంపీపీ కేతా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో అందరూ భారతదేశ రాజ్యాంగస్ఫూర్తిని కొనసాగించాలని, అందరూ దేశభక్తి కలిగి ఉండాలని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం భారతగణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ జాతీయజెండాను ఎగురవేయగా ఆవరణలోని గాంధీ విగ్రహానికి అతిథిగా హాజరైన మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి గణతంత్ర సందేశమిస్తూ అందరికీ 76వ గణతంత్రదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ దేశభక్తికలిగి అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు. ఎండివో ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం రాగా 1950 జనవరి 26నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమన్నారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ పాలనాధికారి



కె.శ్రీనివాసరావు, ఎంఈఓ ఎం.జ్యోతి, ఇవోఆర్‌డి డేవిడ్, కార్యాలయ సిబ్బంది, ఎన్‌ఆర్‌యిజిఎస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఆపార్టీ నాయకులు ఆదివారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేవాలమేరకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చిల్లూరు ప్రసంగిస్తూ స్వతంత్ర భారతదేశంలో ప్రాజస్వామిక స్వయం పాలనను అమలులోకి తెచ్చి భారతదేశ సార్వభౌమాధికార, గణతంత్రదేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని రూపొందించిన ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా వైసిపి యువజనవిభాగం ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, వైసిపి నాయకులు ఇందూరు సురేంద్రరెడ్డి, అండ్రా సుబ్బారెడ్డి, ముతీవుర్, వాసిపల్లి లక్ష్మిరెడ్డి, కొప్పోలు వెంకటేశ్వర్లు, వెంగళరెడ్డి, నందవరం ప్రతాప్, బాలచెన్నయ్య, చిల్లూరు వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, కల్పనారెడ్డి, హేమ, జమ్రు, వినోద్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరి దృష్టిలో పెట్టు-కుని అతి పెద్ద ప్రజాస్వామ్యదేశంగా మన భారతదేశం రూపొందే విధంగా రాజ్యాంగాన్ని ప్రజలకు అందచేశారని, ప్రతి ఒక్కరూ, ప్రతి క్షణం రాజ్యాంగాన్ని అనుసరిస్తే దేశాభివృద్ధికి పాటు-పడిన వారవుతారని అన్నారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని మనం ముందుకు సాగాలని భారత దేశ అభివృద్ధికి పాటు-పడాలని పిలుపునిచ్చారు. 76 ఏళ్లకు పూర్వం 1950లో భారత రాజ్యాంగం ఈ రోజునుంచే అమల్లోకి వచ్చిందన్నారు. ఈ దేశంలో ప్రజలందరికీ కూడా సమానమైన న్యాయాన్ని, స్వేచ్ఛని, సమానత్వాన్ని అందిస్తానని సౌభాతృత్వాన్ని పెంపొందిస్తానని భారత రాజ్యాంగంలో ఆ రోజున రాజ్యాంగ నిర్మాతలు పేర్కొన్నారని, ఈ 76 సంవత్సరాల కాలంలో ఈ దేశం చాలా వరకు అభివృద్ధిలో



ముందుకుపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల విస్తరణాధికారి జె.వెంకటరమేష్, ఎంఈఓలు మురళీధర్, తిరుపాలు, హామీద్, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడు జాతీయ పతాక ఆవిష్కరణ

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** గణతంత్ర వేడుకల సందర్భంగా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు స్వరాజ్యం పత్రిక సంపాదకుడు ప్రభుత్వం నుండి తామ్ర పత్రం అవార్డు గ్రహీత ఇంటి కృష్ణారావు కుమారుడు భారత సైన్యంలో సుదీర్ఘ సేవలు అందించిన ఇంటి కృష్ణారావు చేతుల మీదుగా జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేత మిడతల రమేష్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ స్ఫూర్తితో సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు తొలగిస్తూ పేదరికం నిర్మూలనకు మోడీ సర్కార్ కృషి చేస్తుందన్నారు. దేశం మీద పోరాడుతాం అని కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించడం భారత రాజ్యాంగ స్ఫూర్తిని దేశ సార్వభౌమత్వాన్ని



కించపరచడమేనని రమేష్ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ఎన్నికలలో ఓడించింది కాంగ్రెస్ పార్టీ అన్న విషయాన్ని మరిచిపోయి ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. దేశంలో అసమానతలు నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ వామపక్ష భావ జాలాలు కలిగిన పార్టీలు కొన్ని ప్రాంతీయ పార్టీలు కుట్ర పన్నుతున్నాయి. ఈ కుట్రల పట్ల ప్రజానీకం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తాతూరు పద్మావతి అల్లూరు నాగేంద్ర సింగ్ నాగలక్ష్మి, శ్రావ్య చంద్ర భాస్కర్ వీర రాఘవులు ఏవి సుబ్బయ్య, కే శివకుమార్, జయరామయ్య మువ్వల రాంబాబు, నీలిశెట్టి లక్ష్మణరావు, నారాయణ, నరాల సుబ్బారెడ్డి, నాగ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉత్తమ ల్యాబ్‌టెక్నిషియన్ షఫీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరుకు చెందిన షేక్ షఫీ ఉత్తమ ల్యాబ్‌టెక్నిషియన్‌గా అవార్డు స్వీకరించారు. దుత్తలూరు మండలం నర్రవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్‌టెక్నిషియన్‌గా విధులు నిర్వహిస్తున్న షఫీని జిల్లా యంత్రాంగం ఉత్తమ ల్యాబ్ టెక్నిషియన్‌గా ఎంపికచేశారు. ఆదివారం భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ సుజాత చేతులమీదుగా షఫీ ఉత్తమ అవార్డు అందుకున్నారు. విధులపట్ల అత్యంత చిత్తశుద్ధి, అంకితభావం కలిగిన షఫీ సేవలను జిల్లా అధికారులు గుర్తించి ఆయనను ఉత్తమ ల్యాబ్‌టెక్నిషియన్‌గా ఎంపికచేసి అవార్డు బహూకరించారు. అవార్డు పొందిన షఫీని వైద్యాధికారి, సిబ్బంది, వివిద ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు అభినందించారు.



## పాఠశాలకు నీటిశుద్ధిమిషన్ బహూకరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బోయలచిరువెళ్ళ మజరా నబ్బీనగరం పాఠశాలకు త్రాగునీటి శుద్ధిచేసే మిషన్‌ను చిరువెళ్ళకు చెందిన తెలుగుయువత నాయకుడు హుస్సేన్ 10వేల రూపాయల స్వంత నిధులతో సమకూర్చాడు, ఆ మిషన్‌ను ఆదివారం పాఠశాలలో ఉపాధ్యాయులకు అందజేశాడు. విద్యార్థులు శుద్ధిచేసిన నీటినిత్రాగి ఆరోగ్యవంతంగా ఉండాలన్న లక్ష్యంగా ఆయన సమకూర్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సి.చినరాఘవులు, సిహెచ్ వెంకరత్నం, వెంకటరమణయ్య, కె.హజరత్‌రెడ్డి, ఆర్ చెన్నారెడ్డి, చల్లా మాల్యాద్రిరెడ్డి, చెవుల వెంగయ్య, సోలా వెంకటరత్నం, ఎం.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. దాత హుస్సేన్‌కు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

## అంన్‌వాడీ కేంద్రాల్లో పతాకావిష్కరణలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీకార్యకర్తలు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయజెండాలను ఎగురవేశారు. ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కేశవనారాయణమ్మ, ఎన్.నాగేశ్వరి, కస్తూరి, విజయలక్ష్మి, సురేఖ. పద్మావతి, రమాదేవిల ఆధ్వర్యంలో పట్టణంలోని సుందర్‌నగర్ అంగన్ వాడీ కేంద్రంలో కార్యకర్త పి.రాధ పతాకాన్ని ఎగురవేసి చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. స్తానిక ఎల్‌ఆర్‌పల్లి1 అంగన్‌వాడీకేంద్రంలో కార్యకర్త షేక్ షకీలా పతాకాన్ని ఎగురవేసి గణతంత్రదినోత్సవ కేక్‌ను చిన్నారుచేత కట్‌చేయించి అందరికీ పంచిపెట్టారు. చిన్నారులచే భరతమాత వేషదారణగావించారు. పట్టణంలో, మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు జాతీయజెండాలను ఎగురవేశారు. చిన్నారులకు చాక్లెట్లు పంచిపెట్టారు. అంగన్‌వాడీ కేంద్రాల సహాయకులు, చిన్నారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను లోను మువ్వల జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం గురించి తెలియజేశారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయాధికారి జి.అంజయ్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

# మర్రిపాడులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల తోపాటు ప్రభుత్వ పాఠశాలల్లోనూ, సచివాలయా ల్లోనూ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతి నిధులు జాతీయ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రమైన మర్రిపాడులోని పోలీస్ స్టేషన్లో ఎస్‌ఐ శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్, తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి గోపీనాథ్, నందవరం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలోనే కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలోనూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రిపబ్లిక్ డేను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ముందుగానే ఆటల పోటీలు విద్యార్థులకు నిర్వహించి బహుమతులను గణతంత్ర దినోత్సవంలో అందజేయడం జరిగింది. ఈ తరుణంలో మండల పరిధిలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ విద్యాలయంలో విద్యార్థుల నిర్వహించిన నృత్యాలు అందరిని అలరించాయి. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో విద్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది.



# పూర్వ విద్యార్థిగా పాఠశాల అభివృద్ధికి సహకారం ఇస్తాం

● అధికార పార్టీ నాయకులు తిన్నెలపూడి సిద్దు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పూర్వ విద్యార్థిగా కోళ్ల మిట్ట ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం శాశ్వతంగా ఉంటుందని స్థానిక అధికార పార్టీ నాయకులు తిన్నెలపూడి సిద్దు హామీ ఇచ్చారు. ఆదివారం పంటపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఈ గ్రామం నందు 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు స్థానిక పంచాయతీ పాలక వర్గం హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమం ఏర్పాట్లకు అధికార పార్టీ నాయకులు తిన్నెలపూడి పూర్తి స్థాయిలో సహకారం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో హక్కులు, సమానత్వం, అభివృద్ధి, సంక్షేమం, చట్టాలు, తదితర అంశాలను పొందుపరిచారని వాటన్నిటిని తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటే గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి బుద్ధులు నేర్పాలని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా ఓటు హక్కు విలువను కూడా సమగ్రంగా తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద రంగయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశ్రమంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పల్లిపాడు గ్రామంలో ఉన్న పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తొలుత ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశం సుమంత్‌రెడ్డి మన త్రిమన్న పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ రెడ్డిపోగు సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ చింతపండు సుబ్రహ్మణ్యం నువ్వురు. మహి మహాత్మా గాంధీ విగ్రహానికి పట్టు వస్త్రం, పూలమాల సమర్పించారు అలాగే పల్లిపాడు ప్రాథమిక పాఠశాల టీచర్ పద్మ ఆశ్రమ స్థలదాత పోనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము మరియు ఖాదీ మాల సమర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు శ్రీనివాసరెడ్డి సహకారంతో పిల్లలందరికీ పలకలు, ప్యాడ్లు, తినుబండారాలను పంచిపెట్టారు. గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా కమిటీ సభ్యులు జీవీ రామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదు, మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తు చేస్తుందన్నారు. ఈరోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందని తెలిపారు. ఇది మనమందరం గర్వించాల్సిన, గౌరవించవలసిన రోజు అని ఆయన అభివర్ణించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి మన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసిన మన స్వాతంత్ర్య సమరయోధుల కృషిని గుర్తించడం కోసం మనలో ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలన్నారు. ఇలా ఉన్నప్పుడు దేశం శాంతి, సమానత్వం, న్యాయంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లిపాడు గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# పూనూరుకు నివాళులర్పించిన నుడా చైర్మన్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆర్ఆర్ ఫ్యామిలీ డాబా అధినేత తెలుగుదేశం పార్టీ నాయకులు పూనూర్ రవి కుమార్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న నెల్లూరు జిల్లా సీనియర్ టిడిపి నాయకులు మరియు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పూనూరు రవికుమార్ రెడ్డి గృహానికి వెళ్లి కృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత 33 సంవత్సరాల నుంచి రవి కుమార్ రెడ్డితో ఉన్న అనుబంధం చాలా గొప్పదని తెలిపారు. చనిపోవడం చాలా బాధాకరమై కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న బాల చెన్నయ్య



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతుల మీదుగా జిల్లా దళిత నేత, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకుడు బొమ్మెళ్ల బాల చెన్నయ్య ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆదివారం పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఆయన కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ చేతుల మీదగా ఈ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. బాల చెన్నయ్య అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు దళితుల సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకో రావడం పరిష్కరించడం జరుగుతుంది. ఫలితంగా ఈ ప్రశంస పత్రం అందుకున్నట్లు దళిత నాయకులు తెలిపారు. కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని బాల చెన్నయ్య తెలిపారు.

## బాలుని తల్లిదండ్రులకు అప్పగింత



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గండిపాలెం గురుకుల పాఠశాలలో శనివారం తప్పిపోయిన బాలుడు పి.వెంకటేశ్వరులను ఆదివారం ఎస్‌ఐ శ్రీనివాసులు తల్లిదండ్రులకు అప్పగించారు పోలీసుల కథనం మేరకు బాలుడు బద్వేల్‌లో బస్టాండ్‌లో సంచరిస్తుండగా బంధువులు కనుగొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు బాలుని తీసుకుని వచ్చి తల్లిదండ్రుల్ని పిలిపించి వారికి అప్పగించారు.

## 14 మద్యం సీసాల స్వాధీనం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్టేషన్ పరిధిలోని మర్రిపాడు మండలం చినమాచనూరు గ్రామంలో డ్రైడే సందర్భంగా అనధికారికంగా నిర్వహిస్తున్న మద్యం అమ్మకాలపై తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు సీఐ టీ.లక్ష్మణస్వామి ఆదివారం తెలిపారు. ఈ దాడుల్లో 14 మద్యం సీసాలతోపాటు కె. మల్లెం కొండయ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేజర్ల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మండల తహసీల్దార్ జాతీయ పతాకాన్ని బి.మురళి ఆవిష్కరించారు. జాతీయ గీతాలాపన ఆనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమానికి హాజరైన సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## సీఓ నర్మదాకు అవార్డు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా మెప్మా కార్యాలయంలో పనిచేస్తున్న బుచ్చి మున్సిపల్ కార్యాలయంలో సీఓగా పనిచేస్తున్న అల్లాడి నర్మదాకు 76వ గణతంత్ర వేడుకలు దినోత్సవం సందర్భంగా ఆమె చేసిన సేవలను గుర్తించి బుచ్చి కమిషనర్, చైర్ పర్సన్ ద్వారా ఆదివారం ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె డిఈఓ సుజనా, ఆర్‌పీలు అనురాధ, కామేశ్వరిలకు అభినందనలు తెలిపారు.

# మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యం

**- కమిషనర్ సూర్య తేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ అన్ని విభాగాల సమన్వయంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించడమే లక్ష్యంగా కృషి చేద్దామని కమిషనర్ సూర్యతేజ ఆకాంక్షించారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా కార్యాలయం ప్రాంగణంలో ఎన్‌సీసీ క్యాడెట్ల కవాతుతో కమిషనర్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం జాతీయ జెండాను కమిషనర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర పాలక సంస్థ గౌరవ మేయర్ స్రవంతి హాజరై జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ.. చెత్త రహిత నెల్లూరు నగర సాకారానికై త్వరలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. భూగర్భ డ్రైనేజి పనులను వేగవంతం చేసి స్వచ్ఛ నెల్లూరును రూపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పరిశుద్ధమైన తాగునీటి సరఫరా, దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నామని కమిషనర్ తెలిపారు. పార్కుల నిర్వహణతో పాటు నగర వ్యాప్తంగా ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేపడుతామని కమిషనర్ పేర్కొన్నారు. నగర ప్రజలకు మెరుగైన జీవనాన్ని అందిం చేందుకు అవసరమైన ఉత్తమ సేవలను అందించేందుకు నగర పాలక సంస్థలోని ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల క్రమశిక్షణతో సాధించిన స్వతంత్ర స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నగర పాలక సంస్థ సిబ్బంది విధుల్లో నిబద్ధత పాటించాలని ఆశించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో నెల్లూరు నగరపాలక సంస్థ ఆదర్శంగా నిలిచేలా అందరూ కలిసికట్టుగా కృషి చేద్దామని మేయర్ పిలుపునిచ్చారు. అనంతరం నగర పాలక సంస్థలోని వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి కమిషనర్, మేయర్ లు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. బీవీఎస్ బాలికల పాఠశాల విద్యార్థినులు ఆలపించిన వందేమాతరం గీతం,దర్గామిట్ట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యం వీక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సత్తార్ బాషా, నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, విభాగాల అధికారులు, ఇండోర్, ఔట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశంపై ప్రజలు, యువత ప్రేమను పెంచుకోవాలి

**దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను మరవద్దు : కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**



**కావలి, మేజర్‌న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఐకానిక్ సెల్ఫీ పాయింట్ వద్ద ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది విద్యార్థిని, విద్యార్థినులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల మధ్య 100 అడుగుల స్థూపంపై జాతీయ జెండాను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం బాలికలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అక్కడి వారందరినీ ఆకట్టుకున్నాయి. గణతంత్ర వేడుకల్లో విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మనమందరం జాతీయ జెండా నీడలోనే బ్రతుకుతున్నామని, బ్రహ్మంగారి చెప్పిన కాలజ్ఞానం త్వరలో నెరవేరిపోతుందని తెలిపారు. సెల్ఫోన్, సైన్సు, ఉద్యోగాలపై మక్కువతో దేశభక్తిని మరిచిపోతున్నామని, జండా నీడన మనం స్వేచ్ఛగా, ధైర్యంగా బతుకుతున్నాం కనుక ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని తెలిపారు. మూడు కోట్ల మంది ఆత్మార్పణ చేస్తే మనకి ఈ స్వతంత్రం వచ్చిందని, 1950 జనవరి 26 రాజ్యాంగం పుట్టినరోజు గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. మహనీయుల త్యాగ ఫలితాలను మర్చిపోకూడదని అన్నారు. కాస్మో పాలిటన్సిటీగా కావలి రూపాంతరం చెందిందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో కూటమి ప్రభుత్వాల ప్రణాళికలు అధికార యంత్రాంగం సహకారంతో కావలిని కనకపట్నం గాస్మో పాలిటన్ సిటీగా రూపాంతరం తధ్యమని తెలిపారు. రామాయపట్నం పోర్ట్, ఫిషింగ్ హార్బర్, రానున్నదా రామవరం పోర్టు నేషనల్ హైవే అనుసంధానమై ఉన్న కారణంగా అందుబాటులో వేగవంతమైన రవాణా వ్యవస్థ లక్ష మందికి ఉపాధినిచ్చే 12,500 కోట్ల రూపాయల బిపిసిఎల్ రిఫైనరీ ప్రాజెక్టుకు జూన్ జూలైలో శంకుస్థాపన జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇండో సెల్ తో పాటు మరికొన్ని పారిశ్రామిక సంస్థలు కార్యకలాపాలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టులన్ని ప్రారంభమైతే ప్రస్తుత కావలి జనాభా 1.5లక్షల నుంచి 7.5 లక్షలకు చేరుకునే అవకాశం జాతీయ అంతర్జాతీయ సంస్థల రాకతో కాస్మోపాలిటన్ నగరంగా రూపుదిద్దుకోవడం తధ్యమని తెలిపారు. మౌలిక వసతుల కల్పన లక్ష్యం సాగునీరు, త్రాగునీరురోడ్లు, డ్రైనేజీలు, ఇలా అన్ని వ్యవస్థ ప్రజలకు అవసరమైన రీతిలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా తీసుకుంటామని తెలిపారు. అలాగే పెద్ద పవన్ రోడ్డుకు రైల్వే అండర్పాస్ ఫైర్ ఆఫీసు రోడ్డు ఎదురుగా వెంగళరావు నగర్‌ను అనుసంధానం చేస్తూ ఆర్ఓబి నిర్మాణానికి డిపిఆర్లు సిద్ధం త్వరలో కార్య రూపంలోకి తీసుకువచ్చి అందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. వెంగళరావు నగర్, ఇందిరమ్మ కాలనీ, ముసునూరు, అనుసంధానిస్తూ అంతర్గత వలయ రహదారి నిర్మాణం చేసేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఉదయగిరి రోడ్డు కలుపుకొని పట్టణం పడమటి వైపు నుంచి ముసునూరు పై తట్టు జాతీయ రహదారికి కలుపుతూ బైపాస్ నిర్మాణానికి ప్రతిపాదనలు కేంద్ర మంత్రులు ఘట్కారికి ప్రతిపాదనను పంపామని త్వరలో ఆమోదం పొంది నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు. 54 కోట్లతో చేపట్టిన అమృత్-1 పనులు పూర్తి చేసి 7500 నివాసాలకు కొత్తగా మంచినీటి కొళాయి కలెక్షన్లు అమృతంబి2 ద్వారా మంచినీటి సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కావలి నియోజకవర్గంలో మంచినీటి సమస్య లేకుండా చేస్తామని తెలిపారు. అలాగే సాగునీటిపరంగా నియోజకవర్గాన్ని డెల్టాగా తీర్చిదిద్ది ప్రతి రైతు మోహంలో ఆనందం చూడడమే జరుగుతుందన్నారు. కావలి పట్టణంలో 16 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణానికి కసరత్తు మరిన్ని రోడ్ల కు ప్రతిపాదనలు చేస్తున్నామని తెలిపారు. అలాగే రూరల్ ప్రాంతంలో 27 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం ఇది జిల్లాలోని కావలిని ప్రథమ స్థానంలో నిలిపేందుకు దోహదపడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకొని నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకయ్యు కలెక్టర్ చేతులు మీదగా అవార్డు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా మెప్మా కార్యాలయంలో టీఈఐబిగా పని చేస్తున్న వి.అంకయ్యకు గణతంత్ర వేడుకల దినోత్సవ సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతుల మీదగా ఆదివారం నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో బెస్ట్ వర్కర్ అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా పలు వురు ఉద్యోగులు ఆయనకి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మెప్మా పీడీ ఏ.రాధమ్మలు పాల్గొన్నారు.




సూర్య

## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9963827227**


## ప్రశంసా పత్రం అందుకున్న కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ విధుల నిర్వహణలో అత్యుత్తమ సేవలకు గాను నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజకి జిల్లా కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు.

## డిప్యూటీ కమిషనర్ శివారెడ్డికి విశిష్ట పురస్కారం



**కావలి, మేజర్‌న్యూస్ :** డిప్యూటీ కమిషనర్‌గా పనిచేయుచున్న శివారెడ్డి పట్టణ ప్రజలకు తను అందించిన సేవలను ఉన్నత అధికారులు గుర్తించి విశిష్ట సేవ పథకానికి ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ద్వారా ఈ, పురస్కార అందుకున్నారు. అవార్డు గ్రహీత శివారెడ్డి మాట్లాడుతూ.. అవార్డును అందుకున్నందుకు ఎంతో సంతోషం ఉందని, అలాగే ఈ అవార్డు తర్వాత బాధ్యత ఇంకా ఎక్కువైందని, ఇంకా సేవలందించడంలో ముందుండేందుకు ప్రయత్నం చేస్తామని, అలాగే తోటి సిబ్బందిని తో కలిసి ఒక ప్రణాళికను రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## విడవలూరు ఎస్ఐకు ఉత్తమ పురస్కారం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విధులలో ఉత్తమ సేవలు అందించిన విడవలూరు ఎస్ఐ నరేష్‌కు ఉత్తమ పురస్కారం లభించింది. ఈ మేరకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఎస్పీ విడవలూరు ఎస్ఐ నరేష్‌కు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గాను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉదయగిరి స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కర్నాటి ఇంద్రసేనారెడ్డికి ఎస్పీ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో ప్రతిభ ఘనపరిచిన కానిస్టేబుల్ ప్రశాంత్ కూడా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

# సేవా విభాగంలో సింహపురి సోషల్ సర్వీస్‌కి ప్రశంసా పత్రం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని గడచిన ఆరు సంవత్సరాల క్రితం నుండి నిరుపేదలకు, అనాథ ఆశ్రమాలకు, వృద్ధాప్య ఆశ్రమాలకు, రోడ్డు ప్రక్కన నివసిస్తున్న నిరుపేద కుటుంబాల పిల్లలకు దుస్తులు, ఆహారం, నిరుపేద పిల్లలకు పుస్తకాలు, వారికి అవసరమైన సామాగ్రి అన్నీ కూడా దాతల సహకారంతో సింహపురి సోషల్ సర్వీస్ సభ్యులతో కలిసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింహపురి సోషల్ సర్వీస్ చేసిన సేవా కార్యక్రమాన్ని గుర్తించి నెల్లూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతుల మీద సింహపురి సోషల్ సర్వీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ నయమతుల్లా (బుజ్జి) ప్రశంసాపత్రం అందుకోవడం జరిగింది. అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని చింతా రెడ్డిపాలెంలోని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి నివాసం నందు సింహపురి సోషల్ సర్వీస్ వ్యవస్థాపక



అధ్యక్షుడు షేక్ నయమతుల్లా, సింహపురి సోషల్ సర్వీస్ సభ్యులకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# విద్యుత్ శాఖ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు విద్యుత్ శాఖ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ ఈ విజయన్ జాతీయ పతాకాన్ని ఎగురు చేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని విద్యుత్ వినియోగదారుల కు,అధికారులకు, సిబ్బందికి, రైతులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో మహానుభావుల కష్ట ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవమని ఈ రోజు మనం ఇంత స్వేచ్ఛ యుతంగా ఉన్నామంటే దానికి కారణం మన రాజ్యాంగ వ్యవస్థ అని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ ఇవ్వడమే లక్ష్యంగా ప్రతి అధికారి, సిబ్బంది పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్స్ ఏ.సోమశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ పరందామయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీమతి విజిత, డిప్యూటీ ఇంజనీర్స్, అసిస్టెంట్స్ అకౌంట్స్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలో వాణిశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అన్వర్ హుస్సేన్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండా ఎగరవేశారు అనంతరం వారు మాట్లాడుతూ.. జనవరి 26వ తేదీ మనకు ప్రత్యేకమైన రోజు. భారతదేశం గర్వించదగ్గ రోజు. 1950వ సంవత్సరం జనవరి 26న భారత రాజ్యాంగం అధికారికంగా అమల్లోకి వచ్చిన రోజు. దీన్ని పురస్కరించుకునే గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఇది మనకు 76వ గణతంత్ర దినోత్సవం. అనేక మార్పులు చేర్పులు తర్వాత అప్పటి మన నాయకులు జనవరి 26వ తేదీన రాజ్యాంగంలోని హక్కులను సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 15, 1947వ సంవత్సరంలో మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, రాజ్యాంగం హక్కులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవ టానికి రెండేళ్లకు పైగానే సమయం పట్టింది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ మార్పులు జరిగి, 1950, జనవరి 26వ తేదీ అధికారి కంగా అమల్లోకి తెచ్చారు. ఫలితంగా భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది. గణతంత్ర రాజ్యం అంటే.. ప్రజలే ప్రభుత్వం, ప్రభుత్వమే ప్రజలు అని అర్థం. ప్రతి ఒక్క విద్యార్థి దేశ భక్తిని అలవరుచు కోవాలని,



చిన్నతనం నుండే విద్యార్థులు దేశ భక్తితో పాటు క్రమశిక్షణ - క్రమం తప్పని శిక్షణ అవసరమని మన భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం ప్రతి సంవత్సరం జనవరి 26న దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటారని తెలిపారు. విద్యార్థులలో దేశభక్తి భావాలను ఇనుమడింపజేస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ఉపసర్పంచ్ చల్లా నరసయ్య, టిడిపి గ్రామ నాయకులు రాపూరు శేఖర్, పాఠశాల కమిటీ చైర్మన్ తుళ్లూరు రామయ్య, అన్నం సుధాకర్, అరేద్దుల మణి, గుంజి రవి, పెళ్లూరు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ సరస్వతి నగర్ లోని ఓవెల్ మోడ్రన్ పాఠశాల యందు జనవరి 26 ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎంవీ రమణయ్య ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు విచ్చేసి పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ వారు మన భారతీయులను పెట్టిన కష్టాల గురించి వారి వల్ల మన భారతీయులు పడ్డ ఇబ్బందుల గురించి విద్యార్థులకు వివరించారు. అలా 200 సంవత్సరాలు బ్రిటిష్ వారితో పోరాటం చేసి 1947 ఆగస్టు 15న



స్వాతంత్రం సాధించడం జరిగిందన్నారు. అలా సాధించిన స్వాతంత్రాన్ని ప్రజలు అనుభవించడానికి కొన్ని నిబంధనలు నియంత్రణలు కావాలని మన భారతీయులకు ఒక మహత్తర రాజ్యాంగాన్ని అందజేశారున్నారు. ఈ కార్యక్రమానికి ఓవెల్ పాఠశాలల చైర్మన్ సిఎండి ఆర్.వేణు, సీఈఓ ప్రమీల, జిఎం మహదేవ్, ఈడి బాలు, డీజీఎం శ్రీనివాస్, బిఎంఎ .సుధాకర్ విచ్చేశారు. ఆర్.వేణు మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం మనం ఎందుకు జరుపుకుంటున్నమో విద్యార్థులకు వివారించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

## ఆత్మకూరు ఎస్ఐకు ఉత్తమ అవార్డు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ఎస్ఐ షేక్ జిలానీ ఉత్తమ ఎస్ఐగా ఎంపికై అవార్డును స్వీకరించారు. ఆదివారం భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పి కృష్ణకాంత్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. యువ ఎస్ఐ జిలానీ విధుల నిర్వహణలో అత్యంత చిత్తశుద్ధిగా చురుగ్గా ఉంటూ శాంతిభద్రతలపరిరక్షణ, నేరాల అదుపు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుంటారు. ఆయన సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం ఉత్తమ ఎస్ఐగా ఎంపికచేసి గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డును బహూకరించారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐ జిలానీని స్థానిక పోలీస్ అధికారులు, ఎస్ఐలు, సిబ్బంది, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు అభినందించారు. ఆయన భవిష్యత్తులో రాష్ట్ర అవార్డు పొందాలని వారు ఆకాంక్షించారు.

## ఉత్తమ ఏపీఓ అవార్డు అందుకున్న శిరీష



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం ఏపివో ఎం.శిరీష ఉత్తమ ఏపివోగా ఎంపికై ఆదివారం గణతంత్రదినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ చేతులమీదుగా అవార్డును స్వీకరించారు. విధుల పట్ల చిత్తశుద్ధి, అంకితభావం కలిగి ప్రభుత్వ నియమాలమేరకు కూలీలకు ఉపాధికల్పిస్తూ నిర్ణీత పనిదినాలు అవకాశం కల్పిస్తూ గ్రామీణాబివృద్ధికి తమవంతుగా ఆమె విశేషకృషి చేస్తున్నారు. మండలంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది సంతృప్తిచెందేలాగా ఆమె విధులు నిర్వహిస్తుంటారు. ఆమె ఉత్తమ సేవలను తగుర్తించిన జిల్లా యంత్రాంగం ఉత్తమ ఎపివోగా ఎంపికచేశారు. ఆదివారం ఉత్తమ ఏపివో అవార్డు అందుకున్న శిరీషను ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఎండివో ఐజాక్‌ప్రవీణ్, అధికారులు, సిబ్బంది, ఎన్‌ఆర్‌ఈజీఎస్ టిఏలు, ఇసిలు, క్షేత్రసహాయకులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు అభినందించారు. భవిష్యత్తులో ఆమె రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకోవాలని వారంతా ఆకాంక్షించారు.

## క్రమశిక్షణ, అంకితభావంతో చదువుకోవాలి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణతోపాటు అంకిత భావంతో విద్యార్థులు చదువుకోవాలని తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ గౌరవాధ్యక్షులు, బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ అన్నారు. ఆదివారం బ్రహ్మ దేవి గ్రామపంచాయతీ పరిధిలో జడ్పీ హైస్కూల్‌తో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎంతోమంది మహనీయుల ఫలితంగా భారతదేశంలో స్వాతంత్రం వచ్చిందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని గౌరవాధ్యక్షులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారి పార్టీ నాయకులు అంకయ్య, బద్రి, వెంకట రమణయ్య, శివ, గోపాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# యావత్ తెలుగువారు గర్వించదగ్గ క్షణాలివి

## బాలకృష్ణకు పద్మభూషణ్ రావడంపై కోటంరెడ్డి సంధ్య

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** తెలుగు చలనచిత్ర రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు అందజేయడం తెలుగు జాతి గర్వించదగ్గ విషయమని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సతీమణి కోటంరెడ్డి సంధ్యా తెలిపారు. నర్తకి సెంటర్లో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసిన ఆమె.. బాలకృష్ణకు పద్మభూషణ్ రావడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్తకి సెంటర్లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చిన టిడిపి నేతలు, అభిమానులు పెద్ద ఎత్తున జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. కోటంరెడ్డి సంధ్య మీడియాతో మాట్లాడుతూ.. బాలకృష్ణ 50 ఏళ్ల చిత్ర పరిశ్రమలో ఎన్నో అద్భుత విజయాలను, పురస్కారాలను అందుకున్నారని ఆమె వెల్లడించారు. రాజకీయ, సేవా రంగాలలో మకుటం లేని మహారాజుగా వెలుగొందుతున్నారని కొనియాడారు. బాలకృష్ణ అభిమానులకు తెలుగుదేశం పార్టీ నేతలకు ఈ క్షణం మరుపు రానిదంటూ వ్యాఖ్యానించారు. బాలకృష్ణకు పద్మ భూషణ్ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ఆమె హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావుకి



భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘు నాయకులు వై.రవి, మాజీ కార్పొరేటర్ పిట్టి సత్య నాగేశ్వరావు, కువ్వారపు బాలాజీ, నగర అధ్యక్షులు మామిడాల మధు, క్లస్టర్ ఇంచార్జి జహీర్, అంచురి జానకి, శ్రీనివాసులు నాయుడు, నాగేంద్ర, పెంచల నాయుడు, మహేంద్రరెడ్డి, ఆకుల హనుమంతు రావ్, పసుపులేటి మల్లికార్జున్, తంబీ సుజన్, రమణయ్య నాయుడు, వైవీ గురు, పెంచల బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటి నందు గణతంత్ర వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖలో ఎంఎస్ఆర్ స్పాస్టిక్స్ సెంటర్ నందు 26న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్పాస్టిక్స్ పిల్లలచే చాలా ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి అతిధిలుగా రెడ్‌క్రాస్ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ శ్రీ వాకాటి విజయ కుమార్ రెడ్డి, రెడ్‌క్రాస్ ఎంఎస్ఆర్ స్పాస్టిక్స్ సెంటర్ అడ్వైసర్, మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్ పాల్గొని జాతీయ జండాను ఎగురవేశారు. అనంతరం రెడ్‌క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం కోసం ప్రాణాలర్పించిన మహనీయులని సేవలను గురించి పిల్లలకు తెలియజేశారు. తదుపరి దాసరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛా స్వాతంత్ర్యంతో జీవించాలనే ఉద్దేశంతో మహనీయులు చేసిన త్యాగాల వలన దేశానికీ గుర్తింపు తెచ్చి పెట్టారని తెలియజేశారు. అనంతరం వారు రక్తము యొక్క ఆవశ్యకత రక్తదానం చేయడం వలన కలుగు ప్రయోజనాలను వివరిస్తూ ప్రతి ఒక్కరు సంవత్సరంలో నాలుగు సార్లు రక్తము దానం చేయవచ్చు అని, ఒక్కరు చేసే రక్తదానం వలన ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చునని, కృత్రిమంగా రక్తం తయారు చేయలేమని, అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు కాపాడుట కొరకు ప్రతి ఒక్కరు రక్తదానం చేస్తూ వారి కుటుంబ సభ్యులను బంధువులను, స్నేహితులను రక్తదానం చేయవలసిందిగా ఈ సంధర్భంగా ఈరోజు పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో స్పాస్టిక్స్ చిన్నారులు భరతమాత, సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ, రుద్రమదేవి వంటి మహనీయుల వేషధారణలతో అలరించారు. విశ్వమాత ఫౌండేషన్ వ్యస్తాపకులు శ్రీమతి దూబిశెట్టి కళ్యాణి, వారి సభ్యులు శ్రీమతి జయశ్రీ, రాధ, చుండూరి సుబ్రహ్మణ్యం వారి సహకారంతో పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని, పండ్లని అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రెటరీ పి.మస్తానయ్య, స్పాస్టిక్స్ సెంటర్ ప్రిన్సిపల్ పి.గురునాధ రావు, కో కన్వీనర్ ఎన్.బలరామయ్య నాయుడు, రెడ్ క్రాస్ ఏఆర్‌వీ క్లినిక్ కన్వీనర్ బిరుదువోలు వెంకురెడ్డి, గాంధీ ఆశ్రమ కో కన్వీనర్ ఎన్.రవీంద్ర రెడ్డి, సుమంత్ రెడ్డి, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని గౌరవించడం మన బాధ్యత : శేషం సుదర్శన్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం సుదర్శన్ నెల్లూరు వీఆర్సీ సెంటర్లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శేషం సుదర్శన్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశంలో కల్లా అతిపెద్ద రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని ఇందుకు గాను డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులపాటు వారి కమిటీ బృందంతో అహర్నిశలు శ్రమించి భారత ప్రజల సకల జీవరాసుల సంపద సంప్రదాయాలను అన్ని క్రోడీకరించి వాళ్లందరికీ హక్కులు కల్పించి నేడు పూర్తి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజునే గణతంత్ర దినోత్సవంగా భారత పౌరులమైన మనం జరుపుకోవడం గర్వించదగ్గ విషయమని భారత పౌరుడుగా ఈరోజు మహనీయుల త్యాగాలను గుర్తిస్తూ స్మరిస్తూ ప్రతి ఒక్కరు వాళ్ళ అడుగుజాడల్లో నడవాలని భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలపాటి రఘురామయ్య, ఆలూరు తిరుపాలు, మహమ్మద్ గౌస్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సహాయకులు వెంకటేశ్వర్లకు ప్రశంసా పత్రం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామ సచివాలయంలో మత్స్యశాఖ సహాయకులుగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లకు రాష్ట్ర ప్రభుత్వం విధినిర్వహణ పట్ల అంకితభావంతోపాటు క్రమశిక్షణ ఆయన సేవలను గుర్తిస్తూ ప్రశంసాపత్రాన్ని ఆదివారం



అందజేసింది. 76వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ఆయన తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తూ పనిచేస్తున్నందుకు ప్రభుత్వం గుర్తించింది.

## ఎంపీడీఓ విశిష్ట సేవలకు ఉత్తమ అవార్డు

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లూరు పరేడ్ గ్రౌండ్ నందు జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా బుచ్చిరెడ్డిపాలెం ఎంపీడీవో శ్రీహరి విధి నిర్వహణలో వారి విధులను అంకితభావంతో నిర్వహించి, ప్రజలకు విశిష్ట సేవలు అందించినందుకు ఆయనకు జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఒ.ఆనంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరికి కార్యాలయం సిబ్బంది శ్రేయోభిలాషులు పలు వర్గాల వారు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మొగిలి శెట్టి జమునకు విశిష్ట పురస్కారం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణానికి చెందిన మొగిలిశెట్టి జమున క్రీడారంగంలో స్వీడన్, స్పెయిన్, ఫిన్లాండ్ వెళ్లి వరుసగా మూడు సంవత్సరాలు క్రీడల్లో పథకాలు సాధించినది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందించిన వారికి నెల్లూరు జిల్లా



కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్, ఎస్పీ కృష్ణ కృష్ణకాంత్ చేతుల మీదుగా విశిష్ట పురస్కారాన్ని అందించారు. అనంతరం అవార్డు గ్రహీత మాట్లాడుతూ.. జిల్లా ఉన్నత అధికారుల చేత ఈ విశిష్ట అవార్డును అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

## కలెక్టర్ చేతుల మీదుగా కనకరత్నంకు అవార్డు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న జిల్లా విస్తృత ప్రచార శాఖ అధికారి కె.కనకరత్నంకు ఆయన సేవలను గుర్తించి 76వ గణతంత్ర వేడుకలు దినోత్సవం సందర్భంగా ఆదివారం పోలీస్



పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు ఆయనకి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్‌కు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైసీపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ జాతిని ఉద్దేశించి ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపాలెం సొసైటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో గుండ్ల పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపాలెం సొసైటీ సీఈఓ తుళ్లూరు మల్లికార్జున జాతీయ



జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ మార్పులు జరిగి 1950 జనవరి 26 తేదీన భారత రాజ్యాంగం అధికారికంగా అమల్లోకి తెచ్చారు స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 30నుంచి గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ గ్రామీణ ప్రాంతాల్లో రెండో విడత గడపగడపకు కోటంరెడ్డి కార్యక్రమం షెడ్యూల్ రూపొందించారు. ఈ మేరకు ఆదివారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టిడిపి



నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 6 గ్రామాల ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ములుమూడి, సౌత్ మోపూర్, ఆమంచర్ల, దొంతాలి, దేవరపాలెం, కొండ్లపూడి గ్రామాలలో గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమంకు రూప కల్పన చేశారు. 30వ తేదీ నుండి 13 రోజులపాటు 6 గ్రామాలలో గడప గడపకు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ తిరుగుతామని ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.